శ్రీ రాజయోగి శతకము

శతకములు

13220

శ్రీ రస్తు.

శ్రీమదఖండ సచ్చిదానందరహిత నిత్యపరిపూర్ణాచల స్వరూపులైన

శ్రీతిరుమణిశెట్టి కోటేశ్వర

గురుచరణారవింద భృంగాయమాన చిత్తుండును

నూజవీటిపుర వాసుండును నగు

కంతేటి వీరయ్యగారి

రచియింపంబడిన

ఉపనిషదార్థమను నామాంతరముగల

శ్రీరాజయోగిశతకము.

ఇది

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా దొడ్లేటిపుర నివాసులును

శ్రీమదచల పరిపూర్ణ స్వరూపులును నగు

శ్రీబత్తుల లక్ష్మయ్యగారిచే

భ్రమప్రమాదులు సవరింపఁబడి

నూజవీడు,

శ్రీగౌరీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడి

కంతేటి వీరయ్యగారివలన

నూజవీటియందు ప్రచురింపఁబడియె.

1914.

ప్ర క ట న.

కం. శ్రీరాజయోగవిద్యా వి
చారాంతర్వేదిజనిత • సమరసజ్ఞానా
ధారుఁడవరభక్తి విమలాం
భోరుహావిలసితుఁ గురుప్ర • భుని సేవింతున్.

సీ. అడిదపుసత్తుకవీరా • రాచార్యునికుమారు
స్వగ్గురు గురునకు • త్ర్పతనోసంగి
చిత్కీర్తిగాంచిన • స్వపరబ్రహ్మము
దెలిసిన శ్రీమస్తు • వెన్నెకృష్ణ
బ్రహ్మనిష్ఠచే పర • బ్రహ్మత్వమొందిన
తిరుమలఘు ర్వ్యాస్వయా • ద్రిహిమకరుఁడు
కృష్ణాఖ్యగురుఁడమా • యికజగత్త్రయసుమాన్యుఁ
డమ్మహాత్ముని • శిష్యుఁడమలమూర్తి
మహితనిష్ఠాశి తిరు • మణిశెట్టి కోటయా
ర్యులపాదరాజీవ • యుగముఁనాత్మ

తే. గీ. చేర్చితత్వార్థసుమమాల • గూర్చిమద్గు
రార్పణంబొనరించితి • యార్యులార
వినుఁడికంతేటికులజుఁ • డ వీరయాభి
ధానుడను గురుపదాంబుజ • ధ్యానరతుఁడ.

ఉ. శ్రీకరబ్రహ్మవిద్యరుల • శిష్టకవీంద్రుల రాజయోగుల
న్నాప్రకటభక్తవర్యులను • బ్రస్తుతిజేసిరచింపబూనితి
నీకవితః ప్రపంచమున • యించుకదోషములున్నమన్నన
జేకొనరయ్య దీవరులు • జెల్వగుగుంభిత వాక్యవైఖరుల్.

ముద్రింపవలసిన గ్రంథములు.

శ్రీహరినామ సుధాలహరి భక్తి జ్ఞాన మార్గము.

శ్రీఆంజనేయ తారావళి.

మహాలక్ష్మమ్మ దండకం సహా.

నలోపాఖ్యానము జంగంకథ.

ఈగ్రంథములు అచ్చు కావలసి యున్నవి.

బుధవిధేయుడు,

కం. తేటి వీరయ్య.

శ్రీరస్తు.

శ్రీ రామచంద్ర గురుపరబ్రహ్మణేనమః.

శ్రీ రాజయోగిశతకము.

తే. గీ. శ్రీకరంబగు విజ్ఞాన సిద్ధికొఱకు
సద్గురుస్వామి చరణాంబుజములు దలఁచి
హరిహర హిరణ్యగర్భుల కాత్మ మ్రొక్కి
రమ్యముగ దెల్పెదనువిను రాజయోగి. 1

తే. గీ. గురుఁడె శ్రీహరి రుద్రుండు గురుఁడె బ్రహ్మ
గురుఁడె పరమాత్మ ప్రణవంబు గురుఁడె పరుఁడు
గురునికన్నను పరతత్త్వ మరయ లేదు॥ రమ్యముగ॥ 2

తే. గీ. పరమపదమన కైలాస పదమనంగ
సత్యలోకంబు వైకుంఠ సదనమనగ
గురుపదముదక్క వేఱొండు ధరను లేదు॥ రమ్యముగ॥ 3

తే. గీ. గురుని శ్రీపాద తీర్థంబు గ్రోలబరము
గురువరుని సుప్రసాధంబు గొన్న బరము
సద్గురు ధ్యాన్నమే ప్రొద్దు సలుపబరము॥ రమ్యముగ॥ 4

తే. గీ. పరమునొందుటకొక దివ్య సరణిగలదు
యరమరలు లేక శ్రీగురు చరణములను
మరువకెప్పుడు గొల్వుఁడు మానితముగ॥ రమ్యముగ॥ 5

తే. గీ. గురువరుని మర్మమరయంగ దరముగాదు
హరిహర బ్రహ్మలకునైన వెరవుగల్గి
భక్తిచే గోరి సేవింప బరమొసంగు॥ రమ్యముగ॥ 6

తే. గీ. గురుపదంబున కర్థంబు గోరి వినుము
ప్రథమవర్ణంబు ప్రకృతిగా బరగుచుండు
దానిపైవర్ణమజ్ఞాన ధ్వంసకారి॥ రమ్యముగ॥ 7

తే. గీ. అట్టిగురునకు సద్భక్తిఁ దనుదినంబు
శమతస్థానాంగ భావాత్మికము లనంగ
నాల్గుశుశ్రూష లొనరింప గల్గు ముక్తి॥ రమ్య॥ 8

తే. గీ. గురుని సత్కృపలేకను గోప్యమైన
బరము దెలియంగ దరమానె బ్రహ్మకైన
నరసిసంపూర్ణ బోధజ్ఞు నడుగవలయు॥ రమ్య॥ 9

తే. గీ. వేదవేదాంత శాస్త్రము ల్వాదకిజాలి
జాడదెలియక శాస్త్ర వాసనయు దేహ
లోకవాసనలను జెడె లోకమెల్ల॥ రమ్య॥ 10

తే. గీ. దేహభ్రాంతులలో జిక్కి దేవతలను
వెదకుచుందురు మానవు ల్వెఱ్ఱులగుచు
దేహమందు నగల వాని దెలియలేక॥ రమ్య॥ 11

తే. గీ. తరుణులందును ముద్దుల తనయులందు
ధనములందును భ్రాంతిచే దగులుకొనిరి
యిట్టివారికి కైవల్య మెట్లుదొఱుకు॥ రమ్య॥ 12

తే. గీ. అరయ కామంబు క్రోధంబులనెడి దుష్ట
సంగములుమాని సతతంబు సమరసైక్య
జ్ఞానయోగంబు బూనిన ఘనులుగారె॥ రమ్య॥ 13

తే. గీ. యూర్మ్ములందాసచే భ్రాంతు లుడుగలేక
ధనమదాంధుల గొలుతురు దవిలియపుడు
కష్టజీవుల కెవ్వ్యాధిగల్గు బరము॥ రమ్య॥ 14

తే. గీ. కోటికోలఁ దర్థమునుగూర్చ జేటుకొఱకె
బూటకపు మాటలాడుట కూటికొఱకె
యెన్నివిద్యలు నేర్చిన మన్నుకొఱకె॥ రమ్య॥ 15

తే. గీ. చదువులుగణింప వేరైన సారమొకటె
భూములు విభేదమొందిన భుక్తియొకటె
తనువులిలవేరుగా నున్న తత్వమొకటె॥ రమ్య॥ 16

తే. గీ. తీర్థములటంచు నెన్నియో తిఱిగితిఱిగి
దైవములటంచు నెన్నియో దలఁచిదలఁచి
తుదకు వ్యర్థత్వమొందుట విదినిజంబు॥ రమ్య॥ 17

తే. గీ. గంగయమునా సరస్వతీ సంగమమున
పారహిరణ్మయ కోశాంత వర్తులైన
వారికేలను తీర్థ దైవములభ్రాంతి॥ రమ్య॥ 18

తే. గీ. కన్నులందున సూక్ష్మాంగ మున్న తెఱవు
వన్నెచిన్నెలు గనకున్న నెన్నదరమె
మున్నుగురువాక్య మెఱుఁగని పిన్నలకును॥ రమ్య॥ 19

తే. గీ. అండమెన్నంగ పిండమం దమరియుండు
పిండయండము మధ్యను ప్రణవముండు
ప్రణవమెఱిఁగినయతఁడె పో బ్రహ్మవిదుఁడు॥ రమ్య॥ 20

తే. గీ. పిండమెఱిఁగిన యోగి సద్విమలజీవి
అండమెఱిఁగిన యోగి సత్యముగశివుఁడు
అండపిండము లెఱిఁగిన యతఁడె బ్రహ్మ॥ రమ్య॥ 21

తే. గీ. కూటమెఱిఁగిన యోగికి కుదురుమనసు
మాటలెఱిఁగిన యోగికి మనసునిలదు
గూటమున నాదుబిందులు గూడుచోటు॥ రమ్య॥ 22

తే. గీ. మనసుపవనము లేకమా ఔనయుసుఖము
మనముగూర్చుట విజ్ఞానమహిమసుమ్ము
మనముగూర్చిన మానవు ల్మహినియరుదు॥ రమ్య॥ 23

తే. గీ. పవనమున సోహమునియెడి పథమెఱింగి
బిందువందున నైక్యంబు పొందుపఱచి
నాదబిందుల గల్పుటే నైపుణంబు॥ రమ్య॥ 24

తే. గీ. రేచకము పూరకంబుల రీతిదెలసి
కుంభకంబున గుదియించి గుఱుతెఱింగి
చూపులో చూపు జూచుటే సుఖతరంబు॥ రమ్య॥ 25

తే. గీ. పవనమభ్యాసమున నెట్లు పట్టుబడును
బద్ధమైయున్న మననెట్లు శుద్ధమౌను
మనసుపవనంబు గూర్చెటి మార్గమేది॥ రమ్య॥ 26

తే. గీ. తత్వశోధన జేసిన ధన్యులకును
పంచ వింశకునెఱుగుటే ఫలముసుమ్ము
పంచ వింశాత్మకుండె పర బ్రహ్మమయ్యె॥ రమ్య॥ 27

తే. గీ. సాత్వికున కాత్మశోధన చాలగల్గు
రాజసునకాత్మ విజ్ఞాన రత్నమబ్బ
దా తమోగుణుండాత్మవిద్య గనలేడు॥ రమ్య॥ 28

తే. గీ. శిక్షలేకను మానవుల్ చెడిరి భువిని
దీక్షగల్గిన గోప్యంబు దెలియవచ్చు
గోప్య మెఱుంగక తత్వంబు కుదురదెందు॥ రమ॥ 29

తే. గీ. పంచవింశతి తత్వంబు లెంచిచించి
సంచితాగామికర్మల ద్రుంచవేని
లింగతనుభంగ మెంతటి సంగతిమహీ॥ రమ్య॥ 30

తే. గీ. స్థూల సూక్ష్మాంగములమీరి చోద్యముగను
కారణాంగంబు దాట నేకాంతముక్తి
ముక్తియనవేరె దేశాన మొలచిరాదు॥ రమ్య॥ 31

తే. గీ. జీవగుణములు దలపోసి దేవు నెరిగి
జీవ శివులను గూర్చిన జెలగు ముక్తి
జీవశివభేద మొనరించి చెడిరి నరులు॥ రమ్య॥ 32

తే. గీ. అంగమందున్న లింగంబు నరయగాను
లింగమందున పరమాత్మ లీల దెలియు
అంగలింగైక్యమే కదా యమృతపదవి॥ రమ్య॥ 33

తే. గీ. యెఱుకలకునెల్ల నెఱుకైన యెఱుక వీవు
మఱుపులకునెల్ల మఱుపైన మఱపవిద్య
యెఱుకలో మగ్నమై జేఁగిన పరమసుఖము॥ రమ్య॥ 34

తే. గీ. యెఱుక మనమని ధరఁ దురు స్థిలగుచు
యెఱుక ద్విదళాబ్జమున నిల్చు టెఱుఁగ రవని
యెఱుక మనమైన పరమాత్మ నెఱుఁగు టెట్లు॥ రమ్య॥ 35

తే. గీ. మనసుశుద్ధియె సుజ్ఞానమనెడి మూర్ఖ
జనుల దుర్బోధలను విని చెడ ధరిత్రి
జ్ఞానమునగాక మనము శుద్ధానె దలప॥ రమ్య॥ 36

తే. గీ. ఘోరదావానలముచేతఁ గొట్టవచ్చు
మీరి వారధి కావల జేరవచ్చు
ధీరతమసంబు గుదియింప నేరఁరాదు॥ రమ్య॥ 37

తే. గీ. కాంతరూపంబు గనుఁగొన్న గలఁగుమనము
వింతగాకది పూర్వమం దీశ్వరునకు
మాయమోహిని గనుఁగొన్న మనము చెడదె॥ రమ్య॥ 38

తే. గీ. మగువల మమత్వమున మున్ను ముగురు చెడిరి
తగులుబడి మొదటికి జెడె జగములన్ని
కోరికలకెల్ల పుట్టిల్లు క్రూరమనము॥ రమ్య॥ 39

తే. గీ. అష్టమదములబుట్టించు భ్రష్టుఁజేయు
శ్రేష్ఠులనుపించు మరి దురాత్మ్రష్టుఁజేయు
నష్టకష్టంబులకు మన సాలయంబు॥ రమ్య॥ 40

తే. గీ. మనసుతోఁగూడు జీవుల మనుజులందురు
బుద్ధితోఁగూడు జీవుల బుధులటందురు
చిత్ప్రధముగూడు జీవుల శివుఁడటందురు॥ రమ్య॥ 41

తే. గీ. మనసువిషయంబు లందుండి మరలెనేని
పరము నరచేతి యుసిరిక ఫలమసుమ్ము
మనసు జన్మస్థలంబున మడియునిజము॥ రమ్య॥ 42

తే. గీ. మనసునిర్మాలమా జ్ఞాన మహిమచేత
మనసుజెడకున్న జ్ఞానంబు మహినిలేదు
జ్ఞానమనముల మర్మంబు బూనికనుము॥ రమ్య॥ 43

తే. గీ. బుద్ధిలేకను కొందఱు బుధులమనుచు
విఱ్ఱవీగుచు నుందురు వెఱ్ఱియేమొ
వెఱ్ఱికాత్మవిద్యను వెదుకరాదె॥ రమ్య॥ 44

తే. గీ. మనసునిలుచుట సాధన మహిమకొంత
పూర్వఫలవాసనలఁ కొంత బోధఁకొంత
గాకఁ గురువాక్యము వనంతగదలదెపుడు॥ రమ్య॥ 45

తే. గీ. సాధనములేక తత్త్వార్థ సరణిఁదెలియ
బాధకమెగాని సన్మార్గ పథముగాదు
బోధతోనైన సాధన బొందవలయు॥ రమ్య॥ 46

తే. గీ. చూపులోసర్వ మొకటిగాఁ జూడఁవలయు
రూపనామాదిక భ్రాంతి రోయఁవలయు
పాపవృత్తుల మొదలంట బాపవలయు॥ రమ్య॥ 47

తే. గీ. చూపులో సర్వ రూపముల్ సృష్టిగల్గు
రూపులో భేద భావన రూఢిసుమ్ము
చూపు రూపంబు లొకటిగాఁ జూడఁ సుఖము॥ రమ్య॥ 48

తే. గీ. అణువుగాఁ దోఁచి యట పూర్ణమైనవాని,
ఘనమనంబున దెలియంగ గాదుగాని,
తన్నుదాఁ దెలియదగు మూర్తి దలఁపవలయు॥ రమ్య॥ 49

తే. గీ. యెఱుకచేగల్గు లోకము లెల్ల జూడ
మఱుపుచే దోఁచకుండును మరియుజగము
యెఱుక మరుపులలోనున్న దెఱుఁగవలయు॥ రమ్య॥ 50

తే. గీ. చూపురూపులసందున జూడనమరి
యున్న పరతత్వమును గనుచున్నవాని
కవ్యయపదంబు గలదనుటది నిజమ్ము॥ రమ్య॥ 51

తే. గీ. గోప్యమించుకయును లేక గుణములేక
ప్రకృతికంటకపరమైన బ్రహ్మపదము
నరయదరమౌనె లోకుల కాశగాక॥ రమ్య॥ 52

తే. గీ. ఆశచే గొందరయ్యలు మోసపడిరి
దోసమెఱుఁగని యాశకు తోవలేదు
ఆశమొదలంటగోసిన యతఁడెఘనుఁడు॥ రమ్య॥ 53

తే. గీ. బట్టబయలైన యాబ్రహ్మ పదముతెలియ
సద్గురుస్వామి కృపయెగా సాధనంబు
యెన్ని చదువులు చదివిన నేమిఫలము॥ రమ్య॥ 54

తే. గీ. తత్వమస్యాదివాక్యముల్ దఱచిజూచి
ప్రజ్ఞచే దెలియవలెగాని పరమపదము
తర్కవాదుల కెందైన దరఁముగాదు॥ రమ్య॥ 55

తే. గీ. దృశ్యమౌ వస్తువెల్లను నశ్యమౌను
అరయసూన్యత్వమౌ దృశ్యవిరహితంబు
వుభయదోషాపదోక్షమై యొప్పుపరము॥ రమ్య॥ 56

తే. గీ. తరచుగాఁదాను దనలోన దఱచిదఱచ
సురుచిరంబైన పరతత్వ మెఱుఁగవచ్చు
పాలుదరచియు, యమృతంబు బడయుకరణి॥ రమ్య॥ 57

తే. గీ. ప్రకృతిబ్రహ్మంబటంచును బల్కుచుండు
జ్ఞానహీనుల తలపేల జ్ఞానిజూచు
ప్రకృతిబ్రహ్మగాభేద భావముడిగి॥ రమ్య॥ 58

తే. గీ. పాలలోఁబోయుజలమెల్ల పాలెయౌను
పాలునీరౌనె యెన్నెన్ని పాట్లుపడిన
జ్ఞానియజ్ఞానిగా డెన్నిగతులనైన॥ రమ్య॥ 59

తే. గీ. స్వానుభవశిద్ధిగల్గిన యాత్మవేత్త
కోటికొక్కఁడుగల్గును కోరిచూడ
రాలయందుండి దోపని రత్నమట్లు॥ రమ్య॥ 60

తే. గీ. విశ్వమునదోచు యింద్రియ విషయవర్గ
మెల్లబ్రహ్మంబుగా దోచు నేదలంప
యోగసిద్ధికిమూలంబు యుర్విలోన॥ గమ్య॥ 61

తే. గీ. బాలకోన్మత్త పైశాచ భావగతిని
దోచువిజితేంద్రి యజ్ఞానివేచ, వింద్రి
యాదిదోషంబు లాతఁ డధ్యాత్మఁడౌట॥ రమ్య॥ 62

తే. గీ. జ్ఞానులను పేరుగల్గిన ఘనమటంచు
బేలుదురు కొన్ని శాస్త్రార్థ జాలమెఱిఁగి
జ్ఞానమదియెట్లు యనుభవ జ్ఞానమగును॥ రమ్య॥ 63

తే. గీ. వేషభాషలు గల్గిన వేత్తయౌనె
వాఁడు సత్రియుఁడా పరవాసుఁడౌనె
దోసమెఱుఁగని దొంగల కాశవిడునె॥ రమ్య॥ 64

తే. గీ. తత్త్వమెఱిఁగిన శిష్టుల దఱిచిజూచి
పూని సేవించువారలే పూజ్యులఱయ
కులమునెంచగ పనిలేదు గుణమెఘనము॥ రమ్య॥ 65

తే. గీ. తత్త్వవేత్తలపాదముల్ దలనుమోపి
వందనము సేయువారల వైభవంబు
బ్రహ్మపదమైన లేశ మాత్రమ్మెసుమ్ము॥ రమ్య॥ 66

తే. గీ. యోగములుకర్మ గతిజేసి జోగులైరి
భోగములురోసి కొందరు రాగులైరి
ఆగమార్థంబు దెలియని యధములెల్ల॥ రమ్య॥ 67

తే. గీ. నిత్యనైమిత్తికాదుల నెరపువారి
కాశ యోగాని పరమార్థ మందలేరు
జలధరముగ్రమ్మ చీకటి దొలఁగిపోనె॥ రమ్య॥ 68

తే. గీ. చెలఁగి యజ్ఞాదిక్రతువులు జేయనేల
రాలపూజించి నేలపై వ్రాలనేల
సాధులనుగని సేవింప సార్థకంబు॥ రమ్య॥ 69

తే. గీ. శుద్ధమైయున్న తనకెల్ల శుద్ధిగల్గు
మురికిదేహము కేరీతి మోక్షమబ్బు
తీర్థయాత్రలకాసించి తిఱుగనేల॥ రమ్య॥ 70

తే. గీ. విష్ణుపూజించి కొందఱు శ్రేష్ఠులైరి
శివునిపూజించి కొందఱు శిద్ధులైరి
అద్వయబ్రహ్మమెఱుఁగక యధములైరి॥ రమ్య॥ 71

తే. గీ. మతములనుభ్రాంతిలో జిక్కి మనుజులెల్ల
మోహసంసార వారధి మునిఁగిచెడిరి
దైవమొక్కని మతములు తమకునేల॥ రమ్య॥ 72

తే. గీ. హరిహరులభేదమెంచెడి యల్పమతులు
ఘోరనరకార్ణవము కడఁజేరలేక
జన్మదుఃఖంబు లుడుగని కర్ములైరి॥ రమ్య॥ 73

తే. గీ. దానధర్మాది కర్మలు బూనిశేయ
స్వర్గభోగంబు గల్గుటే సౌఖ్యమండ్రు
ఇహముకన్నను స్వర్గమందేమిగలదు॥ రమ్య॥ 74

తే. గీ. స్వర్గమందున చిఱుభోగ పదవిగనిన
ప్రళయమందున స్వర్గంబు పాడుగాదె
పుణ్యముడిగిన మర్త్యత్వమునువహింతు]॥ రమ్య॥ 75

తే. గీ. క్రూరులైహత్య లొనరించు ఘోరపాపు
లరయశమనుని గృహబద్ధు లౌటనిజము
వారలేరీతి కడతేరలేరుసుమ్ము॥ రమ్య॥ 76

తే. గీ. పుణ్యపాపంబు లొనరింప పుడమిలోన
గర్భనరకాది దుఃఖము ల్గల్గుచుండు
పుణ్యపాపంబులంటక బోఁజలవలయు॥ రమ్య॥ 77

తే. గీ. ధరణిసురులందు గోవందు దంతియందు
కుక్కలందును శ్వపచాది క్రూరులందు
సమతవర్తించువాఁడె పో సుమహితుండు॥ రమ్య॥ 78

తే. గీ. మొక్కవెక్కువటంచును నిక్కపరుల
దిఃఖరింపుచు దెలియరు తిక్కనరులు
మొక్కవెవ్వరుపరమేష్టి సృష్టియందు॥ రమ్య॥ 79

తే. గీ. కాలమును ఫుర్షుచే తమకాలమెల్ల
సపహరింపఁగ దెలియక చపలులగుచు
లోకమాశించి చెడ జన లోకమెల్ల॥ రమ్య॥ 80

తే. గీ. పుడమి ధర్మార్థ కామముల్ బొలయఁజేసి
మోక్షమాసించునట్టి యా మూర్ఖజనుల
కెట్లుదొఱుకునునిర్వాణ మెంచిచూడ॥ రమ్య॥ 81

తే. గీ. సర్వలోకంబులకు పరస్థానమేదో?
అదియెసర్వంబునకు ధర్మమఱసిచూడ
ధర్మమెఱిఁగిన మనుజులు ధరనుయరుదు॥ రమ్య॥ 82

తే. గీ. అర్థమెఱుఁగని మానవుల్ వ్యర్థముగను
అర్థమనివేలు గడియింతు రదియుగాదు
అర్థమన సర్వమును సత్పదార్థమనుట॥ రమ్య॥ 83

తే. గీ. ఇట్టిధర్మంబు నర్థంబు నెఱుఁగగోరు
నట్టిసంకల్పమే కామమనఁగ బరగు
కామమన, విషయేచ్ఛలు గావుసుమ్ము॥ రమ్య॥ 84

తే. గీ. సర్వమును బ్రహ్మమని శృతుల్ చాటుచుండ
దెలసిమరిచెడి హేతువు తెలియలేరు
పరముపై యాశచే యిహ పాటుబడుచు॥ రమ్య॥ 85

తే. గీ. ఇహముపై నాశయను పెనుగ్రహముసోక
కామమోహాది వృత్తులు గ్రమ్ముచుండు
గావున జగద్వేషంబు గలుఁగవలయు॥ రమ్య॥ 86

తే. గీ. తల్లిదండ్రులు నన్నలు తమ్ములాప్త
బంధువులు భార్యసుత హితు లెందరైన
దేహమిడువేళతో జనుదెంచ రవని॥ రమ్య॥ 87

తే. గీ. బాల్యయవ్వన కౌమార వార్ధకముల
కాలములుగూడ నూరేండ్లు గడువటంచు
వ్యర్థముగ కాలవ్యాపన వలదువలదు॥ రమ్య॥ 88

తే. గీ. ఇప్పుడో లేక యెప్పుడో ముప్పునొందు
తప్పఁబోదిది జీవుండు చెప్పకేగు
తెప్పునను సత్పదార్థంబు దెలియవలయు॥ రమ్య॥ 89

తే. గీ. ధనము యెంతెంతయున్నను దగిలిరాదు
యేనుఁగలు గుఱ్ఱములువెంట నేగుదెంచ
వక్కటా ధర్మమొక్కటే దిక్కుదలియు॥ రమ్య॥ 90

తే. గీ. తనుమనంబులు గురునకు ధారబోసి
ధనము సత్పాత్రహిత పరత్వముగ జేసి
దేశమును కాలపాత్రము దెలియవలయు॥ రమ్య॥ 91

తే. గీ. పెద్దలనుగని సేవింప పిరుదియకుము
పెద్దలాచరణీయము ప్రేమగనుము
పెద్దలతో వాదభేదము లొద్దుసుమ్ము॥ రమ్య॥ 92

తే. గీ. ధర్మదెలియని కర్మలు దవిలిసేయ
దుర్మదము హెచ్చి విశ్రాంతి దొఱకదెప్పుడు
ధర్మమెఱిఁగి నటింప సుకర్మసుమ్ము॥ రమ్య॥ 93

తే. గీ. రాజయోగంబు పరమంద రాజపథము
యనుభవజ్ఞాని దొరకుట యరుదుసుమ్ము
దొరికెనేనియు తెలుపరు దుర్మదులకు॥ రమ్య॥ 94

తే. గీ. మందబుద్ధులు సంసార మగ్నులగుచు
సుందరంబగు యోగంబు జెందుటకును
పాలుమాలికచే ఫలభ్రష్టులైరి॥ రమ్య॥ 95

తే. గీ. పొట్టకై మానవుల్ పెక్కు కష్టములను
బడుదు రదే నిర్మలమగుజ్ఞాన పథముఁ జేరరు
పొట్టనింపుట ఘనమాయె పుడమిలోన॥ రమ్య॥ 96

తే. గీ. మృగములును జలచరములు ఖగకులంబు
లెవ్విధంబగు జీవనం బెనసి బ్రతుకు
సృష్టితో జీవనము బ్రహ్మ యేర్పరించె॥ రమ్య॥ 97

తే. గీ. మున్ను నర్చిన యాకర్మమును దొలఁగదు
చేయనిఫలంబుగోరిన చెందబోదు
కర్మఫలమనుభవింపక గాదు పుడమి॥ రమ్య॥ 98

తే. గీ. కర్మయే దేవభావన గల్గుఁటకును
కర్మయే హీనజన్మకు కారణంబు
కర్మలేకున్న జన్మంబు గలుఁగబోదు॥ రమ్య॥ 99

తే. గీ. పంచభౌతికమగు జగ మెంచిచూడ
సంచితాగామి కర్మల సారమేను
మధ్యనున్నట్టి ప్రారబ్ధ మనుభవంబు॥ రమ్య॥ 100

తే. గీ. జీవకరుణా పరత్వంబు జెందుటొకటి
భావమున దేహవిభ్రాంతి బాయుటొకటి
యింతకన్నను మోక్షోక్తి యెందు లేదు॥ రమ్య॥ 101

తే. గీ. దేహధారుల కెల్లను దేవుఁడొకఁడు
వేరుగాజూచి భ్రమజెంద వ్యర్థతనము
నందియుంబెడబాసిన నర్వ మతఁడే॥ రమ్య॥ 102

తే. గీ. మాయగుణకర్మ కాయంబు లాయజూడ
మాయ తెలసిన దనకుదా మాయమాయ
మాయఁదొలఁగినవేత్తలు మాన్యులైరి॥ రమ్య॥ 103

తే. గీ. బ్రహ్మవేత్తల కీమాయ బ్రహ్మమాయ
కార్మికులకెల్ల పెనుమాయ గ్రమ్మినాయ
బ్రహ్మకర్మలు దెలియక భ్రష్టులైరి॥ రమ్య॥ 104

తే. గీ. చూడవేత్తల క్రియలెల్ల చోద్యమాయ
మూఢజనులకు వేడ్కల మూలమాయ
గూఢమెఱిఁగినవారికి గోప్యమాయ॥ రమ్య॥ 105

తే. గీ. తేటగీతంబులను విను ధీవరులకు
తేటగీతంబు లివిసుమ్ము దెలియలేని
మోటుమనుజులకెల్లను మాటలాను॥ రమ్య॥ 106

తే. గీ. శతకమనిచుల్కగాను నెంచకనుదీని
సాంగముగజూడ బయలౌను సారమెల్ల
భావమెఱిఁగి నటించుటే బ్రహ్మపదము॥ రమ్య॥ 107

తే. గీ. మేటితిరుమణిశెట్టి శ్రీకోటయార్య
కరుణ కంటేటి విరయఖ్య కవిసూరి
జనులకానంద సుధలొల్కగను రచించె
రమ్యముగఁ దెల్పెదను విను రాజయోగి. 108

శ్రీరాజయోగిశతకము-సంపూర్ణము.

శ్రీకోటేశ్వరార్పణమస్తు.

శ్రీ రాజయోగి శతకము

సత్యదేవులు

13220